క్లుప్తంగా

'కాంగ్రెస్ పార్టీదే విజయం'



సమావేశంలో మాట్లాడుతున్న సిద్దేశ్వర్

జనగామ రూరల్ : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తోందని రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ అనాలోచిత విధానాలతో గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు రాకుండా ఆలస్యం చేశారన్నారు. దీంతో అప్పులు తెచ్చి పనులు చేపట్టిన ప్రజాప్రతినిధులు చివరకు ప్రాణాలు తీసుకున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో విజయ మనోహర్, రాజిరెడ్డి, మహిళాఅధ్యక్షురాలు బడికే ఇందిరా, యూత్ అధ్యక్షుడు బనుక శివరాజ్, నర్సిరెడ్డి, కళ్యాణి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పూజలు



స్టేషన్‌ఘన్‌పూర్ : ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని తిరుమలనాథ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూజలు చేయగా అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. స్వామివారికి మంగళ వాయిద్యాలు, సుప్రభాతసేవ, అష్టోత్తర శత నామార్చన, బాలభోగం, శ్రీలక్ష్మీనారాయణ ఇష్టి, విష్ణు సహస్ర పారాయణం తదితర పూజలు చేపట్టారు. కాగా నేడు(శనివారం) తిరుమలనాథస్వామి వారి కల్యాణం నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

బ్రహ్మచారికి సన్మానం



బచ్చన్నపేట : తెలుగు లిటరసీలో డాక్టరేట్ పట్టా పొందిన ఉప్పలోజు బ్రహ్మచారికి శుక్రవారం మండల కేంద్రంలో పలువురు నాయకులు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బ్రహ్మచారి రచించిన రచనలు, కవితలకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో మెమోంటోతో సత్కరించారని అన్నారు. కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, నాయకులు నల్లగోని బాలకిషనగ్‌గౌడ్, కవ్వం రాజురెడ్డి, కిష్టయ్య, వెంకటేశం, సిద్దులు, శ్రీనివాస్, యూసూబ్, వెంకట్‌రెడ్డి, అంజయ్య, రాజయ్య, శ్రీను, వేణు, మురళితో పాటు తదితరులు పాల్గొన్నారు.

కావ్యను కలిసిన నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్ / జఫర్‌గఢ్ : బీఆర్‌ఎస్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కడియం కావ్యతో పాటు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హనుమకొండలోని వారి నివాసంలో మండలంలోని తిమ్మంపేటకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించారు. మాజీ సర్పంచ్ మంద మల్లేశం, బూర్ల శంకర్, సుధాకర్‌బాబు, రవి, కుమారస్వామి, చందర్, మహాదేవ్, సముద్రాల మాజీ ఉపసర్పంచ్ ఇమ్మడి హరిప్రసాద్, నవీన్ పాల్గొన్నారు.

ఎస్సీ చైర్మన్‌ను కలిసిన నాయకులు

జఫర్‌గఢ్ : రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన నాగరి ప్రీతంను మండలానికి చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇల్లందుల బాబు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దళితుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

శాలివాహన చక్రవర్తి జయంతి



జనగామ : జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తాలో శుక్రవారం కుమ్మర శాలివాహన ప్రజాపతి–ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం చక్రవర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు జిలుకలపల్లి నరహరి, గౌరవ అధ్యక్షుడు దాసారం కృష్ణమూర్తి, కొలిపాక సంపత్, బుచ్చయ్య, ఎల్లయ్య, రాంచంద్రం, వంగపల్లి విష్ణు, హరికృష్ణ, నర్సింహులు, రవీందర్ తదితరులు ఉన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

● ఆర్డీఓ డీఎస్ వెంకన్న



జఫర్‌గఢ్‌: ఓటు హక్కు అవగాహన ర్యాలీలో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకన్న

జఫర్‌గఢ్ : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న కోరారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. స్థానిక గాంధీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓటర్లు ఏలాంటి ప్రలోభాలకు గురి కావొద్దన్నారు. స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం గ్రామశివారు నల్లబండ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆర్డీఓ వెంకన్న సందర్శించారు. చెక్‌పోస్టు వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డీఎస్ వెంకన్న, డీటీ హరిప్రసాద్, ఆర్‌ఐ అనిల్‌బాబు, సీనియర్ అసిస్టెంట్ అర్జున్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం : ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ వినయలత కోరారు. శుక్రవారం మండలంలోని నెల్లుట్ల, లింగాలఘణపురంలో ఓటు హక్కుపై చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లుట్లలో తహసీల్దార్ మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, అదే విధంగా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమాల్లో బీఎల్‌ఓలు, జీపీ కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

తరిగొప్పుల : ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొవాలని తహసీల్దార్ కిష్టయ్య అన్నారు.ఎంపీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బూత్ లెవర్ అధికారి వద్ద ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. మండల పరిధిలో వంద శాతం ఓటింగ్ నమోదు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి, ఆర్‌ఐ రవీందర్, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ అంజమ్మ, ఆశ కార్యకర్త ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా ఓటును వినియోగించుకోవాలి



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు



తరిగొప్పుల: ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

బచ్చన్నపేట : పార్లమెంటు ఎన్నికల్లో తమ ఓటును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని డబ్బులకు అమ్ముకోవద్దని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని సాల్వాపూర్ గ్రామంలోని బూత్ వద్ద ఓటర్లకు అవగాహన కలిగించారు. అలాగే మండలంలోని పలు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌ఓలు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌ఓలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



బచ్చన్నపేట: సాల్వాపూర్‌లో.. రఘురామకృష్ణ

ఓటుహక్కు వజ్రాయుధం

స్టేషన్‌ఘన్‌పూర్ : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిందని ఘన్‌పూర్ తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు స్వీప్‌లో భాగంగా డివిజన్‌కేంద్రంలో శుక్రవారం బూత్ లెవల్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్‌ఓలు, అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు ఘన్‌పూర్‌లో ఓటు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక జెడ్పీఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుహక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎన్నికల డీటీ రాజేష్‌కుమార్, సత్యనారాయణ, ఆర్‌ఐలు అర్జున్, రవీందర్, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శుక్రవారం ఓటరు అవగాహన ర్యాలీలు నిర్వహించారు. మొండ్రాయిలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ అంజయ్య పాల్గొని మాట్లాడుతూ.. ప్రలోభాలకు లొంగకుండా ఓటర్లలంతా తమ ఓటు హక్కును వినియోగించుకొవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ శ్రీనివాస్, అంగన్‌వాడీ సిబ్బంది, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.



కొడకండ్ల: మొండ్రాయిలో ఓటరు అవగాహన ర్యాలీ



లింగాలఘణపురం: మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

సాగునీరు అందించడంలో విఫలం

దేవరుప్పుల : వరిసాగు చేసిన రైతులకు నీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి విమర్శించారు. శుక్రవారం మండలంలోని సింగరాజుపల్లి బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల ధరావత్‌తండా, ధర్మగడ్డ, సీతారాంపురం, ధర్మాపురం, కడవెండి తదితర గ్రామాల్లో రైతుల పంటలు ఎండిపోతున్న విషయాన్ని మాజీ మంత్రి దయాకర్‌రావు సందర్శించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం విచారకరమన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎండిన పంటలను పరిశీలించి ఎకరానికి రూ.20 వేల పరిహారం అందించాలన్నారు.

ప్రత్యేక చర్యలు చేపట్టాలి

దేవరుప్పుల : ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని సింగరాజుపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెంకట రాములు, ఉపాధ్యక్షుడు బి.ప్రసాద్, మోకు కనకారెడ్డి, రాయపర్తి రాజు, ధర్మబిక్షం, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన



జనగామ రూరల్ : పట్టణంలోని ఏకశిల ప్రైవేట్ ఐటీఐ కళాశాలలో శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్‌బీఐ అంబుడ్స్‌మాన్ రాజేష్ పవర్ బ్యాంక్ కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. లోకేష్, శ్రీధర్, అనిల్, నవీన్, ప్రిన్సిపాల్ సీహెచ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

జనగామ రూరల్ : మండలంలోని ఓబుల్‌కేశావాపూర్ గ్రామానికి చెందిన బాల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా 1984–85 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. నర్సయ్య కుమార్తె సాహితి పేరు మీద పోస్టాఫీస్‌లో ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్‌ను శుక్రవారం కుటుంబ సభ్యులకు అం

సంక్షిప్త సమాచారం

దజేశారు. కార్యక్రమంలో రాజు, యాదన్న, రవిచంద్ర, వేణు, పృథ్వీరాజ్, రాజమౌళి, మురళి, వెంకటేష్, యాదగిరి, సుధాకర్, శ్రీను, మహేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సంపదను కొల్లగొడితే తీరని నష్టం

దేవరుప్పుల : ప్రకృతి సంపదలైన ఇసుక, గుట్టల విధ్వంసాలకు పాల్పడితే రైతులకు పరోక్షంగా తీరని నష్టం వాటిల్లుతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కడవెండి పరిధిలోని వానకొండయ్య లక్ష్మీనర్సింహ్మస్వామి గుట్ట పరిసరాల్లో క్వారీ తవ్వకాలకు అనుమతులు ఇవ్వగా ప్రజా ఆందోళనతో నిలిపి వేశారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ప్రారంభించే చర్యలను అడ్డుకుంటామన్నారు. చెన్నూరు రిజర్వాయర్ కాంట్రాక్టర్ ప్రయోజనాల కోసం వాగు పరివాహక రైతుల భవిష్యత్‌ను దెబ్బతీసేలా దాదాసాహెబ్‌కాలనీ, రాజీవ్‌నగర్ ప్రాంతాల నుంచి ఇసుక తరలించేందుకు చేసే యత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

చిన్నారులకు అల్పాహారం అందజేత



జనగామ : జనగామ పట్టణానికి చెందిన గోపిశెట్టి సరితకిరణ్ దంపతుల కుమారుడు హనీష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఆర్టీసీ బస్టాండు ఏరియాలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారులు వంగ భీమ్‌రాజ్ ఆధ్వర్యంలో చిన్నారులకు అల్పాహారం అందించారు.

దుర్గమ్మ గుడిలో వెండి నగలు చోరీ

చిల్పూరు : మండలంలోని ఫత్తేపూర్ సమీపంలో గల దుర్గమ్మ గుడిలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి ఐదు తులాల వెండి నగలు ఎత్తుకెళ్లారు. మాజీ సర్పంచ్ రూప్లానాయక్ తెలిపిన వివరాలు.. రోజు మాదిరిగా దుర్గమ్మ ఆలయాన్ని తెరిచి పూజలు చేసిన అనంతరం సాయంత్రం తాళాలు వేశారు. కాగా శుక్రవారం ఉదయం ఆలయ తలుపు తెరవగా దుర్గమ్మపై ఉన్న వెండి గొలుసు ఎత్తుకెళ్లారని గుర్తించామన్నారు. వెంటనే ఎస్సై రాజేందర్‌కు సమాచారం అందించామన్నారు.

'కొమ్మూరి'పై విమర్శలు తగవు

బచ్చన్నపేట : డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై కొందరు కావాలనే విమర్శలు చేస్తున్నారని వాటిని ఖండిస్తున్నామని మండలంలోని సిద్దేశ్వరాలయ దేవస్థాన చైర్మన్ గాలి కృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ..జనగామ, చేర్యాల ప్రాంత ప్రజలకు అనేక సేవలను కొమ్మూరి అందిస్తున్నారని అన్నారు. ఇరవై ఏళ్లుగా మాజీ ఎమ్మెల్యేగా కూడా అనేక అభివృద్ధి పనులను చేశారన్నారు. అలాంటి వ్యక్తిపై కొందరు నాయకులు గాంధీ భవన్‌లో ఫిర్యాదు చేయడం సరికాదని అన్నారు. ఇమ్మడి దర్శన్‌రెడ్డి, గాలి ప్రసాద్, గుంటిపల్లి హరినాథ్, బాల్నె రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

తరిగొప్పుల : బీఆర్‌ఎస్ పార్టీకి తొత్తులుగా వ్యవహరించి డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై ఫిర్యాదు చేయడం సరికాదని మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి అన్నారు. దామెర లూకా, మంద చంద్రయ్య, వీరన్న, ఇంద్రారెడ్డి, పోషయ్య, తలకొక్కుల రవి, దామెర జోసఫ్, మహేందర్, దాసు, రవి, ఎడ్ల నవీన్ పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



సామూహిక సీమంతం చేస్తున్న అధికారులు

స్టేషన్‌ఘన్‌పూర్ : పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఆర్డీఓ డీఎస్ వెంకన్న అన్నారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్థానిక రైతువేదికలో ఘన్‌పూర్ ప్రాజెక్టు పరిధి స్థాయి అవగాహన సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఘన్‌పూర్ సీడీపీఓ ఫ్లోరెన్స్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ మాట్లాడారు. బాలింతలు, గర్భిణులు, వృద్ధులు, పిల్లలు తప్పనిసరిగా పోషక పదార్థాలున్న ఆహారం తీసుకోవాలన్నారు. చిరుధాన్యాలు తీసుకోవాలని, సీజనల్ వారిగా లభించే పండ్లను తినాలని ఆయన సూచించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఘన్‌పూర్ పీహెచ్‌సీ డాక్టర్ సంధ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు, గర్భిణులు, తల్లులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

దేవరుప్పుల : మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడలో భాగంగా పౌష్టికాహారం, ఆరోగ్య సూత్రాలు, తల్లిపాల ప్రాధాన్యతపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. పుట్టిన శిశువు ఎదుగుదలతోపాటు అక్షరభ్యాసం వరకూ సేవలందిస్తున్న అంగన్‌వాడీ సిబ్బందిని అభినందించారు. అనంతరం సామూహిక సీమంతాలు చేశారు. ఎంపీఓ సురేష్‌కుమార్, మండల వైద్యాధికారి రాజపురి రవితేజ, రాధిక, సూపర్‌వైజర్లు శ్రీదేవి, అన్వర్ ఉన్నీషా, ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి గెలుపునకు పాటుపడాలి

జఫర్‌గఢ్ : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపునకు సమన్వయంతో కృషిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్ కోరారు. పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పార్టీ సీనియర్ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధానిగా నరేంద్రమోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపారన్నారు. సమావేశంలో ఎండి వలిపాష, బుర్ర తిరుపతిగౌడ్, సింగారపు రమేష్, గడ్డం లింగస్వామి, శ్రీనివాస్, రాజు, శ్రీనుతో పాటు తదితరులు పాల్గొన్నారు. కాగా శక్తి కేంద్రం ఇన్‌చార్జీలుగా మేకల పవన్‌యాదవ్, మేర్గు రామరాజు, బూత్ అధ్యక్షులుగా కట్ట సురేందర్‌ను నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు నాగేష్‌గౌడ్ తెలిపారు.

అరూరి రమేష్‌ను కలిసిన బీజేపీ నాయకులు

మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను జఫర్‌గఢ్ మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు హనుమకొండలోని తన నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎండి వలిపాష, శ్రీనివాస్, పవన్‌యాదవ్, రామరాజు, సురేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్య తీసుకోవాలి



పరామర్శిస్తున్న డీఎంహెచ్‌ఓ హరీశ్‌రాజ్



వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

జనగామ రూరల్ : విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్‌ను విధుల నుంచి తొలగించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ధర్మభిక్షం, సందీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌కు వారు వినతిపత్రం అందజేశారు. అలాగే ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అభిగౌడ్, ఎంఎస్‌ఎఫ్ నాయకుడు గందమల్ల ఉదయ్ కిరణ్ శుక్రవారం హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అలాగే పట్టణంలోని ఎంసీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను డీఎంహెచ్‌ఓ హరీశ్‌రాజ్, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, బీఆర్‌ఎస్ నర్మెట మండల అధ్యక్షుడు చింతకింది నరేష్, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ పరామర్శించారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్‌ను విధుల నుంచి తొలగించాలని కోరుతూ ధర్నా నిర్వహించి ఆర్‌సీఓకు వినతిపత్రం అందజేశారు. ఆందోళనకారులను ఏసీపీ దామోదర్‌రెడ్డి శాంతింపజేశారు.

ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

జనగామలోని పెంబర్తి గ్రామ పరిధిలో గల సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం హాస్టల్‌లో సందర్శించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రక్షాళన చేయాలి

● పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు విజేందర్



తహసీల్ ఎదుట మాట్లాడుతున్న విజేందర్

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయాన్ని ఉన్నతస్థాయి అధికారులు ప్రక్షాళన చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సుంచు విజేందర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ ఎదుట ఆయన మాట్లాడుతూ.. పడమటి కేశ్వాపూర్ గ్రామానికి చెందిన హమాలీ కార్మికుడు కొమ్మాట రఘుపతి ఇటీవల మృతిచెందాడని తెలిపారు. మృతుడికి భార్య శ్యామల, ముగ్గురు కూతుర్లు ఉన్నారని అన్నారు. పైసా లేనిదే ఫైల్ ముందుకు కదలదన్నారు. మాముళ్లు డిమాండ్ చేసిన ఉద్యోగులను సస్పెండ్ చేయాలన్నారు. మృతుడి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. బెల్లంకొండ వెంకటేష్, రాజు, శ్రీనివాస్, అశోక్, రాములు, ఎల్లయ్య, బాలరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టాలి



జనగామ రూరల్ : మాట్లాడుతున్న రహమాన్



స్టేషన్‌ఘన్‌పూర్: ప్రతిజ్ఞ చేస్తున్న బాలవికాస ప్రతినిధులు, ఉపాధ్యాయులు

స్టేషన్‌ఘన్‌పూర్ : ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి భవిష్యత్ తరాలకు అందించాలని బాలవికాస ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ జి.బాబు అన్నారు. మండలంలోని మీదికొండ ప్రభుత్వ పాఠశాలలో బాలవికాస ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జీవకోటికి ప్రాణాధారం నీరు అని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలని, అదేవిధంగా వర్షపు నీరు భూమిలోకి ఇంకేలా ఏర్పాట్లు చేసుకుని భూగర్భ జలాలను పెంచి జలసంరక్షణ చేపట్టాలని ఆయన కోరారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు జలసంరక్షణ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భవిష్యత్‌లో నీటి కొరత రాకుండా చూడాలి

జనగామ రూరల్ : భవిష్యత్‌లో నీటి కొరత రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సామాజిక వైద్యాధికారి రహమాన్, డాక్టర్ శ్రీతేజ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. నీటి వనరులను వృథా చేయకుండా అవసరాల మేరకు వాడుకోవాలన్నారు. సిబ్బంది లావణ్య, అనిత, స్వప్న, రాజకుమారి, అలివేలు మంగ పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీటిని తాగాలి

రఘునాథపల్లి : ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన నీటిని తాగాలని మండల వైద్యాధికారి కమల్‌హసన్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని వైద్య సిబ్బందికి నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామాల్లోని ఉప కేంద్రాలో ఈ నెల 27 వరకు నీటిని వృథా చేయకుండా, స్వచ్ఛమైన నీటిని వాడుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అవగాహన సదస్సులో సూపర్‌వైజర్లు బీకునాయక్, ఝాన్సీరాణి, సులోచన, హెల్త్ అసిస్టెంట్లు విష్ణువర్ధన్‌రెడ్డి, పాండారి, వైద్య సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకా వేయించాలి



పశువుకు టీకా వేస్తున్న వైద్యసిబ్బంది

లింగాలఘణపురం : మండలంలోని రైతుల తమ పశువులకు ప్రభుత్వం ఉచితంగా అందించే గాలికుంటు నివారణ టీకా వేయించాలని పశువైద్యాధికారి అనిత కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని పశువైద్యశాలలో గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో 15,168 పశువులకు టీకాలు వేయాల్సి ఉందని, వచ్చే నెల 14 వరకు వేయడం జరుగుతుందని తెలిపారు. వనపర్తి, నవాబుపేట ఏరియాలో డాక్టర్ భగవాన్‌రెడ్డి, లింగాలఘణపురం, క్లస్టర్ ఏరియా మండల పశువైద్యాధికారి ఆధ్వర్యంలో రెండు బృందాలుగా టీకాలు వేయడం జరుగుతుందని, పాడి పశువులకు టీకాలు వేయడంతో పాలు తగ్గుతాయనే ఆందోళన చెందకుండా భవిష్యత్‌లో వ్యాధి నిరోధించేందుకు టీకాలు తప్పకుండా వేయించాలని సూచించారు. పాల కేంద్రం చైర్మన్ తిరుమలయ్య, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

'పార్టీని నమ్ముకున్న వారికే బాధ్యతలు'

పాలకుర్తి టౌన్ : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న వారికే నాయకత్వం బాధ్యతలు అప్పగించడం సరైన నిర్ణయమని కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యానారాయణ అన్నారు. శుక్రవారం పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం, ప్రజా సంక్షేమ ప్రయోజనాల కోసం పని చేయాలన్నారు. దేవరుప్పుల మండల అధ్యక్షుడిగా ఉన్న పెద్ది కృష్ణమూర్తిని మార్చాలనే డిమాండ్ మేరకు నల్ల శ్రీరాములుకు బాధ్యతలు అప్పగించామన్నారు. పార్టీకి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే క్షమించేది లేదని ఆయన హెచ్చరించారు. సమావేశంలో పీసీసీ నాయకుడు గుంగు కృష్ణమూర్తి, ఎర్రబెల్లి రాఘవరావు, జలగం కుమార్, తోట పాండుకృష్ణ, దేవరుప్పుల మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, కొడకండ్ల మండల అధ్యక్షుడు సురేష్ నాయక్, పాలకుర్తి మండల కార్యదర్శి బైరు భార్గవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మదాసు హరీష్ తదితరులు పాల్గొన్నారు.